## ప్రసంగము 3

# ఇశ్రాయేలు మీద దేవుని ఆరోపణ (2): అవిశ్వాసి ప్రతి రూపములు

## (హోషేయ 4-10)

హోషేయ గ్రంథం – ప్రత్యేకించి నాలుగు నుండి పది అధ్యాయాలు[1] – ఇశ్రాయేలు చేసిన పాపములను గురించి చెప్తున్నాయి, ఆ పాపములే దేశాన్ని నాశనమునకు నడిపించాయి. హోషేయ తన సందేశాన్ని వినిపించిన ఇరవైనుండి ముప్పై సంవత్సరాల కాలంలోనే అష్షూరీయులు ఇశ్రాయేలుపై దండెత్తి దేశాన్ని నాశనం చేసి దాని ప్రజలను చెరగొనిపోయారు. తరువాత ఇశ్రాయేలు మరి ఎన్నడునూ ప్రత్యేక దేశంగా ఉండలేకపోయింది.

ఆ పాపములను హోషేయ "ఇశ్రాయేలు మీద దేవుని వ్యాజ్యముగా" వివరిస్తున్నాడు (హోషేయ 4:1). తన ప్రజల మీద దేవుడు వ్యాజ్యము వేస్తున్నాడు. ఇశ్రాయేలు చేసిన పాపములను వివరిస్తూ ఆయన దృష్టాంతములు, అలంకారములు, సాదృశ్యములను వాడుతున్నాడు.[2] ఆ అలంకారములు, సాదృశ్యములను బట్టి ఇశ్రాయేలునకు ఏం జరిగింది, ఎందుకు జరిగింది అన్న విషయాలను తెలుసుకోవచ్చు. అంతేగాకుండా, ఈ "అవిశ్వాస ప్రతి రూపములను" పరిశీలించడం ద్వారా ఈనాడు జరుగుతున్న అదే పాపములను గమనించవచ్చు. వీటిని మనం గమనించినప్పుడు, "ఈ అలంకారం ఈనాటి సంఘాన్ని ప్రతిబింబిస్తుందా? క్రైస్తవునిగా ఇది నాకు అన్వయింపబడుతుందా? అని మనం ప్రశించుకోవచ్చు."

### విశ్వాస ఘాతకురాలైన భార్య

ఈ గ్రంథం అందిస్తున్న మొదటి "అవిశ్వాస ప్రతిరూపం" లేదా అలంకారం, హోషేయ సందేశంలో ఇశ్రాయేలును సూచించిన రూపం భార్య రూపము. దేవుడు ఇశ్రాయేలును ఐగుప్తునుండి విమోచించినప్పుడు మొదటిగా దేవుడామెను వివాహమాడాడు (2:15; 12:9; 13:4, 5). ఆమెకు అవసరమైన వన్నియు ఆయన సమకూర్చాడు (2:8); ఆయన ఇశ్రాయేలునకు ఎంత ప్రేమ చూపించినా, గోమెరు హోషేయ పట్ల విశ్వాస ఘాతకురాలైనట్లే ఇశ్రాయేలు కూడా ఆయన్ను మరచిపోయి ఇతర దేవతలను ఆశ్రయించి "విశ్వాసఘాతకురాలైంది" (2:13; 4:12; 9:1), ఇశ్రాయేలు యొక్క విశ్వాస ద్రోహాన్ని "వ్యభిచారముగా" (5:3, 4, 7; 6:10; 9:1) ఆత్మీయ వ్యభిచారముగా హోషేయ వర్ణిస్తున్నాడు, ధర్మశాస్త్ర ప్రకారం వ్యభిచారం అనేది మరణకర శిక్షను అందిస్తుండగా, ఇశ్రాయేలు దేవున్ని విడచి తన "విటకాండ్రుల" వెంటవెళ్లి నందుకు నాశనం అయింది. అనగా ఆమె ఇతర దేవతలను ఆరాధించింది.

*మనం విశ్వాస ఘాతకులుగా ఉన్నామా?* మనం క్రైస్తవులమైనప్పుడు క్రీస్తుతో "వివాహం" చేయబడి సంఘంలో భాగంగా ఆయన వధువులమయ్యాము. క్రీస్తు మనలను ఆత్మీయ వరాలతో ఆశీర్వదిస్తాడు (ఎఫెసీయులకు 1:3). అందుకు ప్రతిఫలంగా మనం

ఏం చేయగలం? మనం ఆయనకు నమ్మకంగా ఉన్నామా, లేక ఇతర "విటకాండ్ర" లను వెంబడిస్తూ అన్యదేవతలను ఆరాధిస్తూ వారివెంట తిరుగుతున్నామా? ఎవరైనా వ్యాపారి పనికి అంకితం అయితే "అతడు పనినే వివాహం చేసుకున్నాడు." అని చెప్తుంటాము, అతని పనే అతనికి ఎంతో ప్రధానం అని చెప్పే అలంకారం అది. కొంతమంది క్రైస్తవులు తమ పనికి, ఇతర ఆటపాటలకు, వారి అభిరుచులకు, లేదా వారి ఆస్తులకు "వివాహం" చేయబడి యుంటారు, వారి జీవితంలో అవే దేవుని కంటే ప్రధానం. మన జీవితంలో దేవుని కంటే ముందుగా మనం దేన్నయినా ఉంచితే అవే మనకు దేవుడు అవుతుంది; అప్పుడు మనం ఆత్మీయ వ్యభిచారులమవుతాము.

## కృతజ్ఞత లేని తిరుగుబాటుదారుడైన కుమారుడు

మరో చోట, దేవుడు ఇశ్రాయేలును కుమారునిగా చెప్తున్నాడు, కుమారుడైన ఇశ్రాయేలును దేవుడు ఐగుప్తునుండి విమోచించినా తరువాత, కాలంలో అతడు బయలుకు, ఇతర దేవతలకు అర్పణలను అర్పించాడు. దేవుడు కుమారుడైన ఇశ్రాయేలును తన చేతుల్లోకి తీసుకున్నా, ఆ "కుమారుడు" దాన్ని గుర్తించలేదు (11:1-3). తద్వారా ఇశ్రాయేలు కృతజ్ఞత లేని, తిరుగుబాటు దారుడైన కుమారుడుగా నిరూపించుకున్నాడు.

*మనమూ కృతజ్ఞత లేని, తిరుగుబాటుదారులమైన కుమారులుగా ఉంటున్నామా?* ఇశ్రాయేలు వలె మనమూ దేవుని పిల్లలము (గలతీయులకు 3:26, 27). మనం తిరిగి జన్మించినప్పుడు దేవుడు మనలను ప్రేమించి తన పిల్లలనుగా చేసుకుంటాడు, దాని ఫలితంగా మనం "దేవుని పిల్లలముగా" పిలువబడే ఘనత నొందుతున్నాము (1 యోహాను 3:1, 2). దేవుని పిల్లలముగా మనం సమృద్ధిగా ఆశీర్వదించబడ్డాము. ఉదాహరణకు, ఆయన మన ప్రార్ధనను ఆలకిస్తాడని మనకు వాగ్దానం చేశాడు (1 యోహాను 5:14, 15). అందుకు మనం ఎలా స్పందించాలి? మనం దేవునికి విధేయులగా ఉన్నామా? తమ పిల్లల కోసం అన్నీ చేసే తలిదండ్రుల మాటను దిక్కరించే తిరుగు బాటు పిల్లలముగా మనం ఉన్నామా? దేవుడు మనకు అన్నీ ఇచ్చినా, అవకాశం కలిగినప్పుడు పరిశుద్ధులతో కలిసి ఆయన్ను ఆరాధించే అవకాశాన్ని నిర్లక్ష్యం చేస్తున్నామా?

## తన ఫలములను విగ్రహాములకు ఇచ్చిన ఫలభరిత ద్రాక్ష

అన్యదేవతలకు అర్పించేందుకు దేవతా స్తంభములు, బలిపీఠములను తన ఫలము సమృద్ధితో నిర్మించిన ఇశ్రాయేలును "విస్తారముగా వ్యాపించిన ద్రాక్షచెట్టుతో" హోషేయ పోల్చుతున్నాడు (10:1-3).[3] హోషేయ ప్రవచించిన కాలంలో ఇశ్రాయేలు సమృద్ధి చెందింది అని ఇది చెప్తుంది. ఈ వాక్యాం వ్రాయబడిన సమయంలో ఇశ్రాయేలు సమస్య అది ఫలించక పోవడం కాదు. అయితే దీని సమస్య, ఏమంటే దేశము తన ఫలములను దురుద్దేశము నిమిత్తం ఉపయోగించింది. దాని విస్తారఫలము ద్వారా వచ్చిన సొమ్మును అన్య దేవతల బలిపీఠములను, వారి దోషములను పెంచుకునేందుకు ఉపయోగించింది. కాబట్టి, ఇశ్రాయేలు కున్న సమస్య దాని స్వార్థము: "వారు [తమ కోసమే] ఫలము ఫలించిరి" (10:1); దాని ప్రయోజనాలను, లాభాలను దేవున్ని మహిమ పరిచేందుకు ఇతరులను ఆదుకునేందుకు గాక తమకే వినియోగించుకున్నారు, అందుకు ప్రతిఫలంగా, ఇశ్రాయేలు తమ "అపరాధమునకు

శిక్షనొందును" (10:2).

ఈ సందేశాన్ని మనకు రెండు విధాలుగా అన్వయించుకోవచ్చు: మొదటిగా, *"మనం ఫలిస్తున్నామా?"* అని మనల్ను మనం ప్రశ్నించుకోవాలి, "నేను ద్రాక్షవల్లిని; మీరు తీగెలు" (యోహాను15:5) అని యేసు అన్నారు. మనం ఆత్మీయంగా ఫలించాలి. "ఆత్మ ఫలములను కలిగియుండడం" ద్వారా (గలతీయులకు 5:22, 23) మనమలా ఉండగలం ఇతరులను క్రీస్తు నొద్దకు నడిపించడం ద్వారా మనం "తీగెలుగా" ఉండగలం. తరువాతదిగా మరో ప్రశ్న ఏమంటే, "మనం దేవుని కొరకు ఫలిస్తున్నామా?" అన్నది అలా కానట్లయితే, ఫలించని తీగెలను నరకివేస్తానని యేసు చెప్పిన భోధను మనం గుర్తుంచుకోవాలి (యోహాను 15:2).

రెండవదిగా, *"మనం స్వార్థంగా ఉన్నామా?"* అని మనలను మనం ప్రశ్నించుకోవాలి. ఇశ్రాయేలు చేసిన పాపం విషయంలోను మనం దోషులుగా ఉండకూడదు. మనము విస్తారముగా వ్యాపించిన ద్రాక్షా చెట్టువలె (10:1). మనకు సమృద్ధి కలిగిన తరువాత మనం ఏం చేయాలి? దేవునికివ్వాలని లేదా ఇతరులకు ఇవ్వాలన్న తలంపు లేకుండా మనకోసమే ఖర్చు పెడుతున్నామా? స్వార్థం అనేది క్రైస్తవ జీవితానికి విరుద్ధమైనది. దేవుడు మనకిచ్చిన ఆశీర్వాదాలను ఇతరలకు, దేవుని మహిమ నిమిత్తం వినియోగించాలి.

## "త్రిప్పి వేయబడని అప్పము," "అన్యులతో" కలిసికోవడంవలన నిష్ప్రయోజనమైనది

హోషేయ ఇస్తున్న అలంకారములలో 7:8లో ఒకదాన్ని మనం చూస్తున్నాము: "ఎఫ్రాయిము అన్యజనులతో కలిసిపోయెను; ఎఫ్రాయిము ఎవరును త్రిప్పివేయని అప్పము వంటి వాడాయెను." మందపాటి రొట్టె ఒకవైపు మాత్రమే బాగా కాలి మరోవైపునకు త్రిప్పివేయబడనిదిగా ఇశ్రాయేలు పోల్చబడింది. ఒకవైపు కాల్చబడగా మరోవైపు ఉడకలేదు ఇది. కాబట్టి ఇది నిష్ప్రయోజనమైనది, దేనికీ పనికిరాదు. దీన్ని పారవేయాల్సిందే. ఇశ్రాయేలు అన్యజనులతో కలిసికొనెను అంటే, ఇది ఇశ్రాయేలీయుల మధ్యనుండి విగ్రహారాధనకు ప్రేరేపించిన అన్యలు మరియు ఇశ్రాయేలు ఇతర దేశాలతో సంధిచేసుకునేందుకు యత్నించడమును సూచిస్తుంది. ఈ రెండింటిలోనూ ఇశ్రాయేలు ఇతరులతో జతకట్టకుండా దేవుని ప్రత్యేక జనాంగముగా ఉండవలసిన తన గుర్తింపును కోల్పోయింది, ఇశ్రాయేలు ఎప్పుడయితే దేవుని ప్రత్యేక జనాంగముగా గుర్తింపు కోల్పోయిందో దేవుని దృష్టిలో అది నిష్ప్రయోజనమైనదిగా ఎంచబడింది.

*మనమూ నిష్ప్రయోజకులముగా ఉన్నామా?* ఈనాడు లోకంలో నున్న వారికంటే ప్రత్యేకముగా తన జనులు ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు (రోమా 12:1, 2; యాకోబు 1:27). పాతనిబంధన కాలంలో ఇశ్రాయేలు దేవుని ప్రత్యేక జనముగా ఉన్నట్లు, ఈనాడు క్రైస్తవులైన మనం దేవుని ప్రత్యేక జనముగా ఉన్నాము (1 పేతురు 2:9, 10). తన శిష్యులు లోకమునకు భిన్నంగా ఉండాలని, లోకాన్ని ప్రభావితం చేయాలని యేసు తన శిష్యులకు బోధించారు "మీరు లోకమునకు ఉప్పయియున్నారని," "మీరు లోకమునకు వెలుగైయున్నారని" యేసు చెప్పారు (మత్తయి 5:13-16).

మనం ప్రత్యేకముగా నుండకపోతే ఏం జరుగుతుంది? మనం లోకంతో కలిసిపోతే ఏం జరుగుతుంది? మనం లోకానికి వెలుగుగా ఉండాల్సింది పోయి, లోకమునకు

అనుగుణముగా మలచబడితే (రోమీయులకు 12:2)? అప్పుడు మనం కూడా ఇశ్రాయేలు వలె నిష్ప్రయోజకులముగా ఉంటాము. "ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును? అది బయట పారవేయబడి మనుష్యుల చేత త్రొక్కబడుటకే గాని మరి దేనికిని పనికిరాదు" (మత్తయి 5:13) అని యేసు అన్నారు. మనమూ లోకంలో కలిసిపోయుంటే, లోకం నుండి మనం ప్రత్యేకంగా ఉండకపోతే, "మనం బయటపారవేయబడుటకే గాని మరి దేనికిని పనికిరాము"; మనం ఎవరును "త్రిప్పివేయని అప్పము" వలె – పనికిరాని వారముగా ఉంటాము. మనం దేవునికి పనికి రాని వారముగా ఉంటే, ఇశ్రాయేలు పొందుకున్న శిక్షనే మనమూ పొందుకుంటాము.

## వృద్ధాప్యాన్ని ఎరుగని వృద్ధుడు

హోషేయ 7:9 ఇలా చెప్తుంది,

> అన్యులు అతని బలమును మ్రింగివేసినను అది అతనికి తెలియకపోయెను; తన తలమీద నెరసిన వెండ్రుకలు కనబడుచున్నను, అది అతనికి తెలియదు.

మనలో వృద్ధులముగా నున్న వారికి ఈ అలంకారము అర్థమవుతుంది. మనం మతిమరుపునకు లేదా అజాగ్రత్తకు గురవుతుంటాము. తన వృద్ధాప్యమును, నెరసిన – తలను ఎరుగని వృద్ధునితో హోషేయ ఇశ్రాయేలును పోల్చుతున్నాడు. ఈ వాక్యంలో ఇశ్రాయేలు ఇతర దేశములతో సంధిని ఆశించడమును హోషేయ పేర్కొంటున్నాడు. అయితే ఆ దేశాలు ఇశ్రాయేలుకు సహాయం చేయాల్సింది పోయి, అది దాని నుండి ఎంతో దోచుకుంటూ దాని శక్తిని పీల్చేస్తున్నాయి – అయినా ఇశ్రాయేలు దాన్ని గుర్తించలేదు. ఆ దేశము తన ఆత్మీయ మరియు భౌతిక బలహీనతను గుర్తించుటలేదు.

*మనమూ మన వైఫల్యాలను, శక్తిహీనతను గుర్తించలేకపోతున్నామా?* క్రొత్త నిబంధనలో యాకోబు ఇదే విధమైన అలంకారమును వాడుతున్నాడు:

> ఎవడైనను వాక్యమును వినువాడైయుండి దాని ప్రకారము ప్రవర్తింపని వాడైతే, వాడు అద్దములో తన సహజ ముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు. వాడు తన్ను చూచుకుని అవతలకి పోయి తానెట్టివాడో వెంటనే మరచిపోవును గదా. అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలకడగా ఉండువాడెవడో వాడు విని మరుచువాడు కాక, క్రియను చేయువాడైయుండి తన క్రియలో ధన్యుడగును (యాకోబు 1:23–25).

దేవుని వాక్యం అను అద్దంలో మనలను మనం చూచుకుని మనం ఎలా ఉన్నామో మరచిపోవడం జరుగవచ్చు. మనం అలా చేయకూడదు, మన లోపాలు, తప్పులు, పాపాలను గురించి వాటిని మరచి పోకుండా వాటి విషయంలో మనం ఏదో ఒకటి చేయాలి. యాకోబు చెప్పినట్లుగా, మనం విని "మర్చిపోయేవారముగా" నుండకుండా, దాని "చేయువారముగా" ఉండాలి. దేవుని వాక్యమునకు లోబడడం ద్వారా మనం ఆశీర్వదించబడతాము.

## అక్కడకు, ఇక్కడకు తిరుగాడే పిరికి గువ్వ

మరో ఆస్తకికర అలంకారం 7:11, 12లో కనబడుతుంది. ఇక్కడ హోషేయ ఇశ్రాయేలును

"పిరికి గువ్వతో పోల్చుతున్నాడు." ఈ పోలిక భిన్నమైనది, దీన్నిబట్టి అప్పటికాలంలో పక్షులు జ్ఞానవంతమైనవిగా ఎంచబడేవి కావని అర్థమవుతుంది.[4] ఇశ్రాయేలు యొక్క అవివేకం, పిరికి తనం అది సహాయం కోసం, అష్షూరు, ఐగుప్తు దేశాలను ఆశ్రయించడంలో కనబడుతుంది. ఈ దేశాలు దేవుని ప్రజలకు సహకరించకపోగా, వాటి నుండి లాభం పొందాయి అంతేగాకుండా ఇశ్రాయేలు "బుద్ధిలేని గువ్వ" వలె అన్యదేశాల సహాయాన్ని ఆశించడం దేవుని యందు నమ్మకం లేకపోవడాన్ని సూచిస్తుంది. ఆ అపనమ్మకాన్నే దేవుడు ఖండిస్తున్నాడు. గువ్వలను వేటాడు వారివలె దేవుడు వారికోసం వలను ఏర్పరచి కొట్టి పడవేయుదును అని దేవుడు చెప్తున్నాడు.

*మనమూ దేవుని యందు విశ్వాసం లేకుండా ఉన్నామా?* దేవుని యందు నమ్మకం లేకుండా ఉన్నాననుటకు ఒక సూచన మనం ఆందోళనపడడం. మత్తయి 6:25-34లో యేసుని ప్రకారం, మనం చింతింపకూడదు; మనం చింతిస్తున్నామంటే దాని కారణం, దేవుని యందు మనకు నమ్మకం లేకపోవడమే! ఉదాహరణకు, యేసు "అడవిపువ్వులను" గురించి చెప్తూ వాటి అందము సొలొమోను వైభవమును మించి యున్నదని చెప్తున్నాడు: తరువాతదిగా, "నేడుండి రేపు పొయిలో వేయబడు అడవిగడ్డిని దేవుడీలాగు అలంకరించినయెడల, అల్ప విశ్వాసులారా, మీకు మరి నిశ్చయముగా వస్త్రములు ధరింపజేయునుగదా" (మత్తయి 6:30) అని చెప్తున్నాడు. దేవునియందు నమ్మకం లేకపోవడం ద్వారా ఇశ్రాయేలు బుద్ధిలేని గువ్వగా ఉంటే, మనమాయన యందు నమ్మకముంచకుంటే, మనకూ ఆ ప్రమాదం ఉండదా?

### సరియైన దిశలో గురిపెట్టబడని అక్కరకు రాని విల్లు

హోషేయ చెప్తున్న మరో వింతైన అలంకారము 7:16ఎ లో కనబడుతుంది: "ఇశ్రాయేలు అక్కరకు రాని" అనగా తిన్నగా కొట్టలేని "వంగని విల్లుతో" పోల్చబడింది. ఒక వేటగాడు వంకరగా ఉన్న - విల్లుతో వేటకు వెళ్ళడాన్ని మనం ఊహించగలమా? అతడు దాంతో దేన్ని చంపగలడు? అలాగే ఇశ్రాయేలు గురి కూడా తప్పుగా పెట్టబడింది; దేశం యొక్క ప్రాధాన్యతలు సరిగా లేవు, దాని విశ్వాసం పద్ధతలు మలుపు తిరిగాయి, దాని లక్ష్యం స్థిరంగాలేదు.

*మనం తప్పుడు దిశకు గురిపెట్టామా?* మనం తప్పుడు దిశలో గురిపెట్టినట్లయితే ఇశ్రాయేలు కున్న సమస్య మనకూ ఉన్నట్లే. సంఘంగా మనం దేన్ని సాధించాలి? అన్నటి కంటే ముఖ్యముగా, మనం దేవుని చిత్తాన్ని జరిగించాలి. వ్యక్తులుగా మన గురి ఎక్కడ ఉంది? మనం కూడా అన్నిటికంటే ముఖ్యముగా దేవుని చిత్తాన్నే ఎరిగియుండాలి. మన లక్ష్యాలు వక్రీకరించబడితే మనమే ప్రధానంగా ఉండాలనుకుంటాము అప్పుడు ఇశ్రాయేలు వలె దేవున్ని సంతోషపెట్టలేక కూలిపోతుంటాము. ఈ రోజున మనకున్న సమస్య ఇశ్రాయేలు కున్న సమస్య వంటిదే! మనం సరియైన మార్గం వైపు కాకుండా అన్ని మార్గాలకు తిరుగుతుంటాము. మన దృష్టిని ఎన్నడు పైన ఉంచుము. దేవున్ని సంతోషపరచడం, తోటి వారికి సహాయం చేయడం, "క్రీస్తు నాయందున్నాడు" (గలతీయులకు 2:20) అని చెప్పునట్లుగా జీవించడము మన లక్ష్యముగా చేసుకుందాము.

## సన్మార్గమును తిరస్కరించు మొండి పెయ్య

"పెయ్య మొండి తనము చూపునట్టుగా ఇశ్రాయేలువారు మొండితనము చూపియున్నారు ..." అని హోషేయ 4:16లో వ్రాస్తున్నాడు, "మొండి పెయ్య"[5] అన్న భావనమును నేను అర్థం చేసుకోగలను, నా యవ్వన కాలంలో నేను పాడి పశువులతో ఎక్కువగా గడుపుతున్నప్పుడు ఒక ఆవు ఎంత మొండి తనముగా ఉంటుందో నాకు తెలుసు. ఉదాహరణకు పశువులకు వ్యాక్సిన్లు వేసెందుకు చావిడిలోకి తీసుకు వెళ్ళేందుకు యత్నించినప్పుడు కొన్ని మారాం చేయకుండా వెళుతుంటాయి. అయితే కొన్నింటికి వ్యాక్సిన్ వేయించుకోవడం ఇష్టం లేదన్నట్లుగా మారాం చేస్తూ మొండికేస్తాయి, ఏదైనా ఆవు అలాచేస్తా, దదాపు వెయ్యి కిలోల బరువున్న పశువును డెబ్బై కిలోల బరువున్న మనిషి దాని కిష్టం లేని పనికి దాన్ని తోయడం ఆశ్చర్యంగా ఉంటుంది, మొండి ఆవును (లేదా పెయ్యను) సాధు చేయడం ఎంతో కష్టం!

అదేవిధంగా, దేవుడు ఇశ్రాయేలును ఒక నిర్దిష్ట మార్గంలో నడిపించాలనుకున్నాడు; అయితే ప్రజలు ఆయన మార్గదర్శనాన్ని అంగీకరించలేదు. ఇశ్రాయేలు తన స్వంత మార్గంలో, తనకు వచ్చిన విగ్రహాలను పూజిస్తూ దేవుని యందు గాక ఇతర అన్యదేశములతో సాంగత్యం చేస్తూ తన విధానంలోనే నడవడం ద్వారా తన మొండితనాన్ని చూపించింది, ప్రవక్త ఎంతగా వేడుకున్నా వారు పశ్చాత్తాపపడేందుకు తిరస్కరించారు. ఇశ్రాయేలు యొక్క మొండితనానికి ప్రతిఫలంగా దేశము నాశనం అయింది.

*మనం దేవుని చేత నడిపించబడేందుకు తిరస్కరిస్తున్నామా?* దేవుడు చెప్పిన విషయాలను లెక్క చేయకుండా మన ఇష్టానుసారంగా ఉంటున్నామా? మనమూ చేస్తే ఇశ్రాయేలు ఎదుర్కొన్నట్లే దేవుని చేతిలో ఉగ్రతకు గురవుతాము!

మన నిత్య గమ్యము మన పాపం మీద ఆధారపడి యుండదు, ఎందుకంటే అందరమ పాపము చేసియున్నాము (రోమీయులకు 3:23). అయితే, ఆది మన పాప విషయమై పశ్చాత్తాము పొందామా, అందుకు క్షమాపణ పొందామా అన్న విషయం మీదనే ఆధారపడియుంది. మరోమాటలో చెప్పాలంటే, మనం దేవునికి లోబడి యున్నామా లేదా దేవుని విధానంలో గాకుండా మన స్వేచ్ఛాచిత్తానుసారంగా వెళ్తున్నామా అన్న విషయం మీద ఆధారపడియుంది. క్రొత్తనిబంధనలో దేవుని మాటను తిరస్కరించడం అనేది వాతవేయబడిన మనస్సాక్షిగా చెప్పబడింది (హెబ్రీయులకు 3:12, 13).

మనం మొండి పెయ్యకు వ్యాక్సిన్ వేయయత్నించినప్పుడు అది పారిపోతే, పెద్ద ప్రమాదం. ఏదీ జరుగదు, పశువుకు వ్యాక్సిన్ వేయకుంటే దానికి జబ్బు వస్తుందన్న గ్యారంటీ ఏది లేదు, అయితే మనం మొండిగా ఉండి, వాతవేయబడిన మనసాక్షి గలవారమై మన పాపముల నుండి తిరుగకుంటే, గ్యారంటిగా ఏదో ఒకటి జరుగుతుంది. దేవుని రక్షణను తిరస్కరించి పశ్చాత్తాపం పొందని వారు ఆఖరకు త్రోసివేయబడతారు!

## ముగింపు

హోషేయ నాశనమును ప్రకటించిన ప్రవక్త: ఇశ్రాయేలు నాశనం చేయబడుతుంది. ఇశ్రాయేలీయుల అవిశ్వాస్యత, కృతఘ్నత, తిరుగుబాటుతనం, స్వార్థం, అపవిత్రత ఎందుకో కారణాలను చెబుతుంది. దేవుడు వారిని సరైన మార్గంలో నడిపించేదుకు యత్నించడమును

వారు తిరస్కరించడం ద్వారా వారు అనాలోచితంగా మొండితనంగా తప్పు మార్గంలో నడిచారు.

---

సూచనలు

[1]రెండు భాగాల ఈ ప్రసంగంలో మొదటి భాగం ఈ పుస్తకం ముందు భాగంలో కనబడుతుంది. [2]ఈ ప్రసంగంతో కొన్ని దృశ్య శ్రవణాలనుపయోగించవచ్చు, ప్రసంగంలోని ప్రధాన విషయాలను చార్టు లేదా బొమ్మలుగా వేసి భార్య, కుమారుడు. ద్రాక్షచెట్టు, కేతు, వృద్ధుడు, గువ్వ, వింటి, పెయ్య బొమ్మలను ప్రదర్శింపవచ్చు. [3]ఇతర వాక్యాలు ఇశ్రాయేలును దాదాపు అదే అర్థంలో చూపిస్తుంటాయి: 9:10లో ఇశ్రాయేలు అరణ్యములో దేవుడు దొరకబుచ్చుకున్న ద్రాక్షపళ్ళులో చెప్పబడింది. 9:16లో దేశము ఎండిన వేరుగల ద్రాక్షచెట్టుగా పోల్చబడింది. 14:4–7లో ఇశ్రాయేలు భవిష్యత్తు ద్రాక్షచెట్టువలెకాకుండా, “ద్రాక్షచెట్టువలె వారు వికసింతురు,” లెబనాను ద్రాక్షరసము వాసనవలె వారుపరిమళింతురు అని చెప్పబడింది. [4]పక్షులు అంత జ్ఞానవంతముగా ఉండవు అన్న విషయము “పక్షిబుర్ర” అన్న మాటలోను అర్థమవుతుంది. దీన్ని అన్నిటికి అర్థంకానట్టుగా చూసే వారినుద్దేశించి అంటారు. [5]10:11లో ఇశ్రాయేలు “అభ్యాసము గల పెయ్యవలె” పోల్చబడింది.